www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 18, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 233 | పేజీలు: 08 | వెల: 5/-



7 లో..

## త్వరలో బిఆర్ఎస్ ముక్కలవ్వడం ఖాయం

- తెలంగాణ రాజకీయాల్లో పోటీ కాంగ్రెస్ - బిజెపి మధ్యే
- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు



## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

2 లో..


# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

- పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు
- పాలమూరు అన్యాయం చేసిన కేసీఆర్
- బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సీఎం రేవంత్



మహబూబ్‌నగర్,జనవరి17(వార్త వేదిక సూర్య): దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శిం చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చెయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి

మిగతా 2లో..




## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎడీగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ

మిగతా 2లో..




## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

- రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా

హైదరాబాద్,జనవరి 17(వార్త వేదిక సూర్య): తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల పక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల పక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన

మిగతా 2లో..



## తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుఆరులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ

కోల్‌కతా,జనవరి17(వార్త వేదిక సూర్య): బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళు ,, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని

మిగతా 2లో..



### జనవరి 28 నుండి 31 వరకు

## మేడారం జాతర

- కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు
- నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం

ములుగు,జనవరి17(వార్త వేదిక సూర్య): రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు.

మిగతా 2లో..




## పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

- మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని

కోల్‌కతా,జనవరి17(వార్త వేదిక సూర్య): భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు

మిగతా 2లో..



### ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా

## రేవంత్ రెడ్డి జిల్లాల రద్దు కుట్ర

- రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలపై తీవ్రంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని పార్టీ శ్రేణులకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): జిల్లాల పునర్విభజన పేరుతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను రద్దు పేరిట రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో జరిగిన పార్టీ సమావేశంలో ఈ మేరకు కేటీఆర్ వారికి దిశా నిర్దేశం చేశారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి

మిగతా 2లో..

## లక్కీడ్రాల పేరుతో మోసాలు

- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- నగరపోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్,జనవరి17(వార్త వేదిక సూర్య): సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు'

మిగతా 2లో..

### గణతంత్ర దినోత్సవ వేళ

## రాష్ట్రాలకు హై అలర్ట్

- ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం



న్యూఢిల్లీ,జనవరి17(వార్త వేదిక సూర్య): గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే

మిగతా 2లో..

## ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

- తీవ్ర విమర్శలు చేసిన ఇరాన్ సుప్రీం ఖమేని



టెహ్రాన్,జనవరి17(వార్త వేదిక సూర్య): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్న ఆయన.. ఇరాన్‌లో ఆందోళనలకు, ప్రాణ నష్టానికి ఆయనే కారణమని ఆరోపించారు. ఇటీవల చోటు చేసుకున్న ఆందోళనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఖమేనీ తొలిసారి ప్రస్తావించారు.

ఇటీవల ఆందోళనల వెనుక అమెరికా కుట్ర దాగుంది. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడం వారి లక్ష్యం. ఆందోళనల వేళ అమెరికా అధ్యక్షుడు స్వయంగా వ్యాఖ్యలు చేస్తూ నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. అందుకే ఆయన్ను నేరస్థుడిగా పరిగణిస్తున్నాం. నిరసనల్లో పాల్గొన్నవారు అమెరికా కోసం పనిచేసిన వారే.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పట్లు పూర్తి

**వరంగల్,జనవరి17(వార్త వేదిక సూర్య):** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు



తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పు కొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినెట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు.

వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# జనవరి 28 నుండి 31 వరకు మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)
వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి



రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు వీరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)
కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి



పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూ గరిష్ఠ పరిమితి చట్టం తె[illegible]లు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని




సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా రేవంత్ రెడ్డి జిల్లాల రద్దు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)
అందాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, కేసీఆర్ గారు పరిపాలన వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు.

కానీ పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన అత్యంత కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కేటీఆర్ సూచించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

మరోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమిష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, మహబూబ్‌నగర్ పట్టణానికి మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు పోవాలన్నారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు.

నల్లగొండ జిల్లా ఉమ్మడి జిల్లా నేతలతో జరిగిన సమావేశంలోనూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. దీంతోపాటు ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని, 24 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నదో, ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా రద్దు చేస్తూ పోతున్నదో వివరించాలన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రం నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. దీంతోపాటు అన్ని మున్సిపాలిటీలలో గతంలో టీయూఎ ఫ్‌ఐడీసీ మరియు పురపాలక శాఖ ద్వారా అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాలన్నారు.

గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ ఆపివేసిందని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, ఈ మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆ ఎన్నికల స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు.

ఈ సమావేశం సందర్భంగా ప్రతి పార్టీ నేత తమ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పరిస్థితులను, సంసిద్ధతను పార్టీ నేతలకు వివరించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న హరీష్ రావు అనేక అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు.

# ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)
విద్యా సంస్థలు, ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేశారు. ఎంతో మందిని గాయపరిచారు' అని సుప్రీం లీడర్ ఖమేనీ పేర్కొన్నారు. ఆందోళనకారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న మందుగుండు సామగ్రిని వినియోగించారని ఖమేనీ ఆరోపించారు. యుద్ధం వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అనుకోవడం లేదన్నారు. నేరస్థుల్లో విదేశీయులూ ఉన్నారన్నారు. నేరస్థులెవరినీ విడిచిపెట్టబోమని, కేసులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో దాదాపు 800 మందికి ఇరాన్ మరణశిక్ష అమలు చేస్తుందనే వార్తలు వచ్చాయి. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ దేశాలు జోక్యం చేసుకోవడం తదితర పరిణామాల తర్వాత ఇరు దేశాలు వెనక్కి తగ్గినట్లు కనిపించింది. ఈ నేపథ్యంలో ఖమేనీ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఇరాన్ హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3వేలకు పైగా మరణించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)
ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షీదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షీదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# జెఇఇ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల

**న్యూఢిల్లీ,జనవరి17(వార్త వేదిక సూర్య):** జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. జనవరి 21, 22, 23, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డుల్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్-1 పరీక్ష, 29న పేపర్ -2 పరీక్ష జరగనున్నాయి. ప్రస్తుతానికి తొలి నాలుగు రోజుల అడ్మిట్ కార్డులను విడుదల చేయగా.. 28, 29 తేదీల్లో జరిగే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేయనున్నారు. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. తొలి షిఫ్టు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో షిఫ్టు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

(మొదటి పేజీ తరువాయి)
అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అఎఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్య కుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)
వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్)
నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

## లక్కీడ్రాల పేరుతో మోసాలు

(మొదటి పేజీ తరువాయి)
అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంత మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.
ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎలాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

## పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

(మొదటి పేజీ తరువాయి)
సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)
అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

## తిరుగు ప్రయాణంలో జనం

### రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు

**నల్లగొండ,జనవరి17(వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు-మిర్యాలగూడ-హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.






## సంక్రాంతి సందర్భంగా ఘనంగా క్రీడల నిర్వహణ

### బహుమతులను అందజేసిన సర్పంచ్ కందిమళ్ళ గోపాల్ రెడ్డి

**రామన్నపేట, జనవరి 17(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి సందర్భంగా నీర్నెముల గ్రామంలో వాలీబాల్ అదే విధంగా క్రికెట్ క్రీడలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో వాలీబాల్ ప్రథమ బహుమతి విజేతలుగా నిలిచినటువంటి 7 హిల్స్ జట్టు సభ్యులకు 5000/- రూపాయలు నగదు బహుమతి మరియు షీల్డ్ అదేవిధంగా ద్వితీయ బహుమతి పొందిన శ్రీ చత్రపతి శివాజీ యూత్ వారికి 2500/- షీల్డ్, మరియు క్రికెట్ పోటీలో మొదటి బహుమతి పొందిన గల్లి బాయ్స్ యూత్ వారికి 10000/- నగదు బహుమతి తోపాటు షీల్డ్ మరియు ద్వితీయ బహుమతి పొందిన శ్రీ చత్రపతి శివాజీ యూత్ వారికి 5000/- నగదు బహుమతి షీల్డ్ సర్పంచ్ కందిమళ్ళ గోపాల్ రెడ్డి అందజేశారు. ఇటీవల నిర్నెమ్ముల గ్రామకి చెందిన విద్యార్థి హాకీ విభాగంలో జాతీయస్థాయిలో సెలెక్ట్ అయిన నోముల సుదర్శన్ కుమారుడు నోముల సాయి కుమార్ కి ప్రోత్సాహకంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారు మాట్లాడుతూ భవిష్యత్తులో తాను మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు.

## అంబేద్కర్ యూత్‌కి డప్పులు విరాళంగా అందజేసిన భూరెడ్డి రేణుక జనమేజయరెడ్డి

**మోటకొండూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ వారికి గ్రామ వాసి భూరెడ్డి రేణుక జనమేజయరెడ్డి డప్పులు





విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల బిక్షపతి, గంధమల్ల స్వామి ,గంధమల్ల చంద్రయ్య,గంధమల్ల మద్దార్ ,గంధమల్ల నరసింహ, గంధమల్ల పాపాయ్య,గంధమల్ల రవి ,గంధమల్ల రాజు, గంధమల్ల ఉప్పలస్వామి, గంధమల్ల శ్రీను ,గంధమల్ల సురేష్ , మహంకాళి ఉప్పలయ్య, మహంకాళి మధు, గంధమల్ల అశోక్, గంధమల్ల మహేష్ ,గంధమల్ల శంకర్ ,గంధమల్ల మల్లేష్ ,చిన్నా ,శ్రీకాంత్ ,నవీన్, నరేష్, శివ ,ప్రశాంత్ ,ప్రవీణ్ ,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చాడ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా వీరగాని శ్రీనివాస్ గౌడ్


**మోటకొండూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలములోని చాడ గ్రామంలో గౌడ్స్ సొసైటీ సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో చాడ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా వీరగాని శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .అలాగే ఉపాధ్యక్షులుగా శవ్వ సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, గొల్లపల్లి వెంకటయ్య గౌడ్, కోశాధికారిగా సీస మంగయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కూరల మురళి గౌడ్, కంకటి వెంకటేష్ గౌడ్, నరసింహ గౌడ్, పెల్లిమేల్లి భూమయ్య గౌడ్ ,నీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.



శనివారం నాడు ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మిటేషన్ అధికారి ( ఏవో) జగన్మోహన్ ప్రసాద్ కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఇటీవల మోత్కూరు నియోజకవర్గం ఏర్పాటుకు ఇటీవల ప్రజల నుంచి సేకరించిన సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో అంత్యంత్య వెనుకబడినమండలంగా మోత్కూరు ఉందన్నారు గతంలో మోత్కూరు తాలూకా కేంద్రగా కొనసాగడంతోపాటు నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న అసెంబ్లీ నియోజకవర్గాలలో మోత్కూరు. నియోజకవర్గం ఏర్పాటు కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఇక్కడ నియోజ వర్గం కేంద్రం చేసినట్లయితే గుండాల, ఆత్మకూరు (ఎం) అడ్డ గూడూరు, మోటకొండూర్ మండలాల ప్రజలకు పరిపాలన సౌలభ్యం ఉంటుందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ 5 మండలాలలో 68 రెవెన్యూ గ్రామాలు 90 గ్రామ పంచాయతీలు 170391 ఉందని ( ఒక లక్షల డెబ్బై మూడువేల మూడు వందల తొంబై ఒక్కటి) జనాభా ఉందని 2026 నాటికి ఈ జనాభా మరో 50,000 పెరుగుతుందని ,ఈ లెక్కన మోత్కూరు నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు కు అన్ని విధాలుగా అర్వత ఉందని ఏ.వో. జగన్మోహన్ ప్రసాద్ కు దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి నియోజకవర్గ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సీ , ఎస్.టీ. బీసీ సంఘం నాయకులు అంబాల విష్ణు.. ఉన్నారు

# వెల్లంకిలో లైబ్రరీని సందర్శించిన పోచంపల్లి లీడేల్ స్కూల్ విద్యార్థులు

**రామన్నపేట, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మండలంలోని వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన లైబ్రరీని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సోమవారం సందర్శించారు.

వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్ విఠలాచార్యను శాలువాతో సన్మానించి గ్రంథాలయం కోసం పుస్తకాలను, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగ విఠలాచార్య మాట్లాడుతూ గ్రంథాలయాలు, విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు ఉన్నచోట న దేవతలు ఉంటారని, నా వద్ద విద్యాభ్యాసం చేసిన పలువురు అన్ని రంగాలలో అగ్రశ్రేణిలో రాణిస్తున్నారని అందులో తమ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు పోచంపల్లిలో లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం అభినందనీయమని, ఇలాంటి మరెన్నో స్కూలు ఏర్పాటు చేసి తమ గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కర్నాటి మహదేవ్, కర్నాటి నరసింహ,గంజి భాస్కర్, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి, వనం శిరీష, స్కూలు ప్రిన్సిపాల్ కాశీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# సోలార్ పవర్ కేంద్రాన్ని పరిశీలించిన డి.ఆర్.డి. ఏ.నాగిరెడ్డి

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామ శివారులో ఇటీవల ఏర్పాటుచేసిన సోలార్ పవర్ కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభి వృద్ధి అధికారి (డిఆర్డిఏ) టి నాగిరెడ్డి శనివారం నాడు సందర్శిం చారు. అక్కడ జరుగుతున్న బుష్ క్లియరెన్స్ పనులను పరిశీలించి, వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం అనాజిపురం, పొడిచేడు గ్రామాలలోని నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న వర్షాకాలంలో నర్సరీలలో మొక్కలను సంసిద్ధం చేయాలని ఈజిస్ స్టాప్ ను ఆదేశించారు. ఎరువుల మిశ్రమాన్ని కలిపి కవర్లతో నింపి విత్తనాలు సేఫ్ గా మొలకెత్తే లాగా చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులకు అవసరమైన మొక్కలు నాటాలని , రోడ్డుకు ఇరువైపులా నాటే మొక్కలను పెద్దగా ఉండాలని ఎప్పటికప్పుడు నీరు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీఓ పైళ్ల జనార్దన్ రెడ్డి , అనాజీపురం, పొడిచేడు సర్పంచులు బీసు వెంకటయ్య, జిట్టా సైదులు, ఏపీవో ఎస్ కరుణాకర్, టి ఏ ఎస్ లు యాదగిరి, జాఫర్ పి. ఎస్ ఎస్ శోభన్, రమేష్ ఎఫ్ ఏ ఎస్ అంజలి , వీరస్వామి, జిపి స్టాప్ పరశురాములు, రమేష్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 17 నుంచి 22 వరకు సిఎం కప్ క్రీడోత్సవాలు

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించే సిఎం కప్ క్రీడోత్సవాలలో భాగంగా శనివారం నాడు మున్సిపల్ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కాగడాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించి అక్కడ విజేతలుగా నిలిచిన విద్యార్థులకుఆటలను మండల స్థాయిలో ప్రమోట్ చేస్తామన్నారు. మండల స్థాయిలో 28 నుంచి 31 వరకు క్రీడోత్సవాలు జరుగుతాయని, ఈ ఆటలను గ్రామపంచాయతీ స్థాయిలో పిడి పిఈటి ద్వారానే విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి ఎం.ఈ.ఓ. సత్యనారాయణ, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, ఉపాధ్యాయులు ధర్మారపు వెంకటయ్య, పి.డి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఉన్న 12 వార్డుల సంబంధించి రిజర్వేషన్లను యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో రొటేషన్ పద్ధతిలో జిల్లా కలెక్టర్ డ్రా “పద్ధతి ద్వారా తీసినట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. 1వ, వార్డు (జనరల్ ) 2వ వార్డు ఎస్సీ మహిళ 3వ, వార్డు ( ఎస్.టీ జనరల్) 4వ వార్డు (జనరల్) మహిళ 5వ, వార్డు (జనరల్ మహిళ) 6వ వార్డు( ఎస్సీ జనరల్) 7వ, వార్డు (బీసీ మహిళ) 8వ,వార్డు 9వ వార్డు ( జనరల్ ) 10 వ,వార్డు( బీసీ జనరల్ ) 11వ , వార్డు (బీసీ జనరల్) 12వ, వార్డు (జనరల్ మహిళ) ఖరారు చేసినట్లు కమీషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.






## మున్సిపల్ చైర్మెన్ పీఠం రెండో వార్డు కీలకం...

### మోత్కూరు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళకు కేటాయింపు.

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయిస్తూ రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు అధికారికంగా ఖరారు చేశారు. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ పద్ధతిలో పాటించ డంలో ఈ దపా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చైర్మన్ పదవి వస్తుందని పలువురు అంచనాలు వేశారు. అందుకనుగుణంగా ఈసారి ఎస్సీ మహిళ చైర్మన్ కొనసాగనున్నారు. ఇప్పటికే 12 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు జిల్లా కలెక్టరేట్ లో అధికారులు ఖరారు చేశారు. చైర్మన్ రిజర్వేషన్ కాస్త వెల్లడి కావడంతో చైర్మన్ పదవిని ఆశలు పెట్టుకున్న బీసీ జనరల్ సామాజిక వర్గాలకు నిరాశే మిగిలింది. చైర్మన్ పదవి కేటా యిచడంతో 12 వార్డులలో కేవలం ఒక్క రెండో వార్డు మాత్రమే ఎస్సీ మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆ వార్డు గెలుపొందిన మహిళకు మాత్రమే మున్సిపల్ చైర్మన్ కొనసాగే అవకాశం ఎక్కువగా ఉండనుంది. ఈ వార్డే ఎన్నికల్లో కీలకంగా కానుంది. గతంలో ఇదే వార్డు జనరల్ మహిళకు కేటాయించారు. ప్రస్తుతం అందరి దృష్టి ఈ వార్డు పైనే ఉంది. మరి గెలుపొకూడదు ఈ ఎన్నికలు ముగిసే దాకా వేచి చూడాల్సిందే...

## నేడు మోత్కూరుకు ఎమ్మెల్యే రాక

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశం ఈ నెల 18న ఉదయం 9;30 గంటలకు స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ , మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత బిబి లక్ష్మీనర్సిం.హ్మా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ హాజరౌవుతారని అన్నారు. మున్సిపల్ పట్టణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయ కులు, అనుబంధ నాయకులు సకాలంలో హాజరుకావాలని కోరారు.






# బరితెగించిన మట్టి మాఫియా

- కె.వి.తండలో తప్పిన పెను ప్రమాదం
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా
- మహేశ్వరంలో అక్రమంగా మట్టి మాఫియా ఆగడాలు
- ఇంత జరుగుతున్న పట్టించుకోని మహేశ్వరం రెవెన్యూ అధికారులు
- తక్షణమే మట్టి మాఫియాపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళన
- మహేశ్వరం నాగారంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**మహేశ్వరం, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మహేశ్వరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మట్టి మాఫియా మహేశ్వరంలో రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తూ మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండా గ్రామంలో మట్టి లారీలు 4 విద్యుత్ స్తంభాలను ఢీకొట్టడంతో పక్కనే ఉన్న ఇంటిపై విద్యుత్ తీగలు తెగి పడ్డాయి భారీ ప్రమాదం తప్పింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ అక్కడున్న గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. బయట ప్రజలుంటే పెద్ద ప్రమాదం జరిగేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి మాఫియా రెచ్చిపోతున్న స్థానిక పోలీసులు కానీ రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కె.వి





తండాలో సీలింగ్ ల్యాండ్ గవర్నమెంట్ భూమిలో మట్టితో దందా రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలం కేబి తండా మట్టి మాఫియాకు కేబి తండాలో ఉన్న 16 కెవి వైర్లు తెగి కింద పడడం జరిగింది. గతంలో ఎమ్మార్వో ఎన్నిసార్లు మట్టి మాఫియా గురించి చెప్పిన పట్టించుకోలేదని పట్టించుకోలేదని స్థానిక ప్రజలు వాపోయారు. వెంటనే మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ఎందుకు అధికారులు నాయకులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ భూములు మట్టిని తరలిస్తున్న



అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నించారు. మహేశ్వరం, నాగారం గ్రామంలో కూడా అక్రమంగా మట్టి మాఫియా ఆగడాలుజరుగుతున్నాయని వెంటనే అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గతంలో రాజకీయ లబ్ది కోసం మంఖల్‌ని మండలం కాకుండా అడ్డుకున్నారు

**చరిత్ర కలిగిన మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి**

**మంఖల్ మండల కేంద్రంగా అందరికీ అందుబాటులో ఉంటుంది**

**రెవెన్యూ పరంగా రవాణా పరంగా కమర్షియల్ పరంగా అనుకూలంగా మంఖల్**

**రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మణికొండ నర్సింగ్ రాజ్**

**మహేశ్వరం, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మణికొండ నర్సింగ్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే అన్ని ప్రాంతాల వారికి అనుకూలంగా ఉంటుందని ముఖ్యంగా రవాణా పరంగా ఆర్థికంగా రెవెన్యూ పరంగా కమర్షియల్ పరంగా ఏ విధంగా చూసినా మంఖల్ గ్రామాన్ని మండలం గా ప్రకటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని మరింత అభివృద్ధి జరుగుతుందని



ఆయన అన్నారు. ఫ్యూచర్ సిటీ దృష్టిలో పెట్టుకొని మంఖల్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్ ఉండడం పక్కనే కూత వేటు దూరంలో ఏర్పాటు ఇటు ఫ్యాబ్ సిటీ హార్ట్ హార్డ్ వేర్ పార్కు ఇలా అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉంటుందని పరిపాలన పరంగా కూడా చాలా బాగా ఉంటుందని ఆయన అన్నారు. 1985లో ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ ఉన్నప్పుడు కొత్త మండలాలను ఏర్పాటు చేశారు. అప్పుడు మంఖల్ గ్రామాన్ని ప్రత్యేక మండలం గా గుర్తించి మండలంగా చేసే క్రమంలో కొందరు రాజకీయ లబ్ధి కోసం మంఖల్ గ్రామాన్ని మండలం కాకుండా అడ్డుకున్నారు.చరిత్ర పరంగా చూసిన మంఖల్ గ్రామానికి చరిత్ర ఉందని అధికంగా రెవెన్యూ కలిగిన గ్రామం అని మంఖల్ మహేశ్వరం అంటేనే ఇప్పటికీ హైదరాబాద్ వారికీ తెలుస్తుందని అన్నారు. కావున మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మంఖల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించే సమయంలో కొంతమంది కుట్ర చేసి మంఖల్ కాకుండా మహేశ్వరాని మండలం గా చేశారని అదేవిధంగా మంఖల్ గ్రామాన్ని మున్సిపాలిటీగా చేసే సమయంలో కూడా సెంటు భూమి రెవెన్యూ లేని తుక్కుగూడను మున్సిపల్‌గా చేశారని ఇలా ప్రతిసారి మంఖల్ గ్రామానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిసారి ఏదోరకంగా రాజకీయంగా అడ్డుపడుతూ గ్రామానికి అన్యాయం చేశారని ఇకనైనా నాయకులు అధికారులు గుర్తించి మంఖల్ గ్రామానికి మండలంగా ప్రకటిస్తే అభివృద్ధితోపాటు అందరికీ అనుకూలంగా ఉంటుందని అద్భుతమైన ప్రగతి జరుగుతుందని మరోసారి మంఖల్ గ్రామానికి అన్యాయం చేయకుండా న్యాయం చేస్తూ మంఖల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మంఖల్ గ్రామ పంచాయతీ పరిధిలో తుక్కుగూడ ఒక వార్డుగా ఉండేదని అలాంటి మంఖల్ గ్రామాన్ని అన్యాయం చేస్తూ ఎక్కడ మంఖల్ గ్రామం పేరు లేకుండా చేస్తున్నారని చరిత్ర కలిగిన మంఖల్ గ్రామాన్ని చరిత్రలో లేకుండా చేస్తున్నారని నర్సింగ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి మంఖల్ గ్రామానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారులు నాయకులు ఆలోచన చేసి మంఖల్ గ్రామానికి మండలంగా ప్రకటించాలని నర్సింగ్ రాజ్ కోరారు.






# హెల్మెట్ ధరిస్తేనే మన ప్రాణాలకు రక్షణ

**మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు జైలు శిక్షలు తప్పదు**

**కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించిన**

**మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ ఏ చంద్రశేఖర్**

**మహేశ్వరం, జనవరి 17(వార్త వేదిక సూర్య):** హెల్మెట్ ధరిస్తేనే మన ప్రాణాలకు రక్షణ లభిస్తుందని మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ ఏ చంద్రశేఖర్ అన్నారు. ఎరివే అలివే కంపెయిన్–2026లో భాగంగా కందుకూరు ఎస్‌హెచ్ఓ ఆధ్వర్యంలో కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు మరియు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు



శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు.మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు దారి (రాంగ్ రూట్)లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు.

అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజువల్ ఎయిడ్స్, పోస్టర్లు మరియు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మహేశ్వరం ఏ చంద్రశేఖర్ కందుకూరు ఎస్ ఐ సీతారాం, ట్రాఫిక్ ఎస్ఐ పాండు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**దేవరకొండ, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం 18-01-2026(ఆదివారం) సాయంత్రం 03.00 గంటలకు దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దేవరకొండ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరు కానున్నారు కావున మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కాగలరు దేవరకొండ పట్టణ కమిటీ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల హాజరుకావాలని కోరనైనది.



## దశదినకర్మలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**మోటకొండూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## సావిత్రి భాయ్ పూలే స్టడీ సెంటర్‌లో పిల్లలకు ఆట వస్తువుల డొనేషన్


**రామన్నపేట, జనవరి 17(వార్త వేదిక సూర్య):** శోభనాద్రిపురం పరిధిలోని సావిత్రి భాయ్ పూలే స్టడీ సెంటర్లో చదువుతున్న పిల్లల కోసం డా,, బాబు జాగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు జంగిలి కుమార్ ఆట వస్తువులను డొనేట్ చేయడం జరిగింది. పిల్లల చదువుతో పాటు వారి




మానసిక, శారీరక అభివృద్ధికి ఆటలు ఎంతో అవసరమని భావించి ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.
ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఇతరులు కూడ ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్టడీ సెంటర్ నిర్వాహకులు ఎర్ర నరేష్, ఏరుకట్ల నర్సింహా సభ్యులు జంగిలి క్రిష్ణ, ఎర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు సోమయ్యకు ఘన నివాళి

**మోత్కూరు, జనవరి 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ చెందిన రాపోలు సోమయ్య శనివారం ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి



సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట. వల్లపు సమ్మయ్య, గొలుసుల దుర్గయ్య, వల్లపు రాజు ధండ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**- సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సామాజిక కార్యకర్త సంగిశెట్టి






క్రిస్టఫర్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపుగా 40 సంవత్సరాలు పైబడి ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తు వేయాలనుకోవడం నిర్ణయం మంచిది కాదని గ్రామంలో అనేకమంది వృద్ధులు వికలాంగులు పెన్షన్ దారులు చాలామంది ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆయన అన్నారు.




## రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను కలిసిన నల్లపు రాజు కుమార్



**సికింద్రాబాద్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ను రంగారెడ్డి జిల్లా పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం జాయింట్ సెక్రటరీ నల్లపు రాజుకుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలవాతో సత్కరించి సంక్రాంతి, కనుమ మరియు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా నల్లపు రాజుకుమార్ మాట్లాడుతూ... ఈ సంక్రాంతి పండుగ రోజున కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ అదేవిధంగా ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ డాక్టర్ హేమ సామలను అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు

**సికింద్రాబాద్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కొరకు చేపట్టిన శాంతి ర్యాలీ కార్యక్రమంలో ఏం.జి రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ను నాయకులను పోలీసులు




దురుసుగా ప్రవర్తించి అక్రమ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ శాంతి ర్యాలీని అనుమతులు ఇచ్చాక అర్ధరాత్రి అనుమతులు రద్దు చేశామని అక్రమ అరెస్టులు సరికాదని మండిపడ్డారు ఎన్ని కేసులు పెట్టిన అక్రమ అరెస్టులకు బయటపడేది లేదని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేవరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పోలీసుల ప్రవర్తన మరి దారుణంగా ఉందని వాపోయారు ఒక మహిళ ప్రజాప్రతినిధి అని చూడకుండా ఇష్టారీతిన వ్యవహరించారు అని పోలీసులపై మండిపడ్డారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ, పింకీ,లక్ష్మి, గగన,లలిత,జ్యోతి, ప్రవళిక, సుజాత,భాగ్య,మనిమంజరి, సత్యవతి,పద్మ,అర్చన, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

-ఆడెపు సతీష్

**దేవరకొండ, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు క్యూ న్యూస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ రిపోర్టర్ ఆడెపు సతీష్




మాట్లాడుతూ పేదవాడికి ఏ కష్టం వచ్చినా మల్లన్న ఉన్నాడని ధైర్యంతో ఉన్నారని అనుక్షణం అనునిత్యం ప్రజా సమస్యలే ఏజెండాగా ప్రశ్నిస్తూ బీద వర్గ ప్రజల కు ఆశ దీపంగా ఉంటూ అక్షరమే ఆయుధంగా తన మాటలను తూటాలుగా పేలుస్తూ ఏ ఆపద వచ్చిన క్యూ న్యూస్ వేదికగా ప్రశ్నిస్తున్న మల్లన్న రాజకీయ రంగంలో మరెన్నో పదవులు పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు ఎర్ర యాదగిరి,సహదేవుడు,వెంకటయ్య, పరమేష్, నాగరాజు, కర్ణయ్య,రమేష్ పర్వతాలు ముత్యాలు శివ ఈదయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పేదల గూడు.. ఇప్పుడు నేరగాళ్ల నీడ!

### గాంజా, మద్యం మత్తులో కేటుగాళ్ల ఆగడాలు.. వణికిపోతున్న మహిళలు
### పట్టించుకోని పాలకులు.. గాలికి వదిలేసిన అధికారులు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఆదర్శ కాలనీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పుడు ఆదర్శంగా నిలవాల్సింది పోయి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత వెరసి.. ఒకప్పుడు పేదల కలల సౌధాలుగా ఉన్న ఈ భవనాలు ఇప్పుడు చీకటి సామ్రాజ్యానికి నిలయాలుగా మారుతున్నాయి. నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటం, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఈ డబుల్ బెడ్రూం సముదాయం అసాంఘిక శక్తులకు స్వర్గధామంగా మారింది. రాత్రి పగలు తేడా లేకుండా అక్కడ గాంజా విక్రయాలు, మద్యం సేవించడం నిత్యకృత్యమైంది. మత్తుకు బానిసలైన యువకులు, అపరిచిత వ్యక్తులు ఆ ప్రాంతంలో తిష్టవేసి అరాచకాలు సృష్టిస్తున్నారు.

ముఖ్యంగా పక్కనే ఉన్న ఆదర్శ కాలనీ నివాసితులకు ఈ పరిస్థితి నరకప్రాయంగా మారింది. ఆ దారి గుండా వెళ్లే మహిళల పట్ల మత్తులో ఉన్న వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా అసభ్యకరంగా ప్రవర్తించడం, అసభ్య పదజాలంతో దూషించడం చేస్తున్నారు. మహిళలు అటుగా వెళ్లాలంటేనే భయంతో వణికిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా 'మాకేం పట్టదు' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ అసంపూర్తి భవనాలపై అధికారుల నియంత్రణ లేకపోవడం వల్లే ఇలాంటి ఆగడాలు జరుగుతున్నాయి. నిర్మాణం పూర్తి చేయకపోతే కనీసం ఆ ఇళ్లలోకి ఎవరూ వెళ్లకుండా రక్షణ చర్యలు (సీలింగ్ ఆర్ ఫెన్సింగ్) చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల నేరగాళ్లకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఇళ్ల సముదాయం లోపలికి ఎవరినీ అనుమతించకుండా గేట్లు లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంతంలో వెంటనే పోలీస్ గస్తీని పెంచి, మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టాలి




అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసి అర్హులకు అప్పగిస్తే తప్ప ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ?ఏదైనా అవాంఛనీయ ఘటన జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి, ఆదర్శ కాలనీ ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**గట్టుప్పల, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీపు జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం, వీబీజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ. 18 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చినట్లు ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి, రైల్వే, విమానయాన, పోస్టల్ తదితర సంస్థలను కార్పోరేట్ సంస్థలకు ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. భూస్వాములకు, పెట్టుబడుదారులకు వారి సంపదకు రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకువస్తుందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా




ఆందోళన కొనసాగుతుందన్నారు. విత్తనంపై అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా కేంద్రమే తన ఇష్టానుసారంగా బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఆ చట్టం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమన్నారు. నల్లగొండలోఈనెల 19న జరిగే ముగింపు సభకు కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కార్మికుల సమస్యల పై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేస్తారని కోరుతూ గట్టుపల్ గ్రామపంచాయతీ సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్,రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు ఏర్పుల సైదులు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బొబ్బల చంద్రయ్య, పసుపుల చెన్నయ్య, నల్లవెల్లి బిక్షం, గుంటోజు విశ్వనాథం, కర్నాటి యాదయ్య, ఖమ్మం యాదయ్య, కురుమతి సాలయ్య, కురుమతి శంకర్, మందుల శంకర్, బాణావత్ సురేష్, మంగ సత్యనారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## టీజీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో దళిత సర్పంచులకు మరియు ఉప సర్పంచులకు దేవరకొండ ఐబిలో సన్మానం

**దేవరకొండ, జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం లోని మాదిగ మాల గెలుపొందిన సర్పంచులకు టీజీ ఎంఆర్పిఎస్ దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో దేవరకొండ హైబి గెస్ట్ హౌస్ లో శనివారం నాడు సర్పంచులు మరియు ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో గత 30 సంవత్సరముల నుండి ఇది వివిధ స్థాయి పదవులు చేసిన ఉద్యమ నాయకులు మొన్న జరిగిన ఎన్నికల్లో సర్పంచులైన వారికి మరియు ఉప సర్పంచ్లకు వార్డు నెంబర్లకు ఎన్నికైన మాదిగ మరియు మాల సర్పంచులకు దేవరకొండ నియోజకవర్గం టీ జి ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సర్పంచులకు సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీ ఎంఆర్పిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య రాష్ట్ర కన్వీనర్ వారి యేసయ్య దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పోతే సహదేవుడు దేవరకొండ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు జిల్లా కార్యదర్శి ఎర్ర యాదగిరి మారేపల్లి యాదగిరి చింతపల్లి మండల అధ్యక్షులు కొంద్ర పల్లి నాగేష్ గుడిపల్లి మండల అధ్యక్షులు ఎర్ర వంశీ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ ఎం ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ దేవరకొండ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మారేపల్లి గిరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మాదిగ నాయకత్వం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం లో గత 30సంవత్సరాలనుండి వివిధ స్థాయి పదవులు చేసిన ఉద్యమనాయకులు పని చేసి మొన్న జరిగిన స్థానిక ఎన్నికలో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు మరియు వార్డు మెంబర్స్ ఎన్నికైన మన మాదిగ మరియు మాల నాయకులకు దేవరకొండ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులురాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, రాష్ట్ర కన్వీనర్ అరేకంటి యేసయ్య, దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తెం సహదేవుడు దేవరకొండ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు.జిల్లా కార్యదర్శి ఎర్ర గిరి, దేవరకొండ మండల అధ్యక్షులు మారేపల్లి యాదగిరి చింతపల్లి మండల అధ్యక్షులు ఏసు, చందంపేట అధ్యక్షులు కొంద్రపల్లి నగేష్, గుడిపల్లి మండల అధ్యక్షులు ఎర్ర వంశీ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సీతయ్య ఎం ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈయొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు

## నల్గొండ నగర పాలక సంస్థతో పాటు, ఇతర మున్సిపాలిటీల వార్డు స్థానాలకు మహిళా రిజర్వేషన్‌లు ఖరారు

- బి.చంద్రశేఖర్

**నల్లగొండ,జనవరి 17 (వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని నల్గొండ నగర పాలక సంస్థతో పాటు, ఇతర మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మహిళా రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, బి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 6 మున్సిపాలిటీలు,నల్గొండ నగర పాలక సంస్థ మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ప్రకారం, అలాగే 2011 జనాభా ప్రాతిపదికన, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా



రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని తక్కిన ఆరు మున్సిపాలిటీలలో 162 మున్సిపల్ వార్డులకు గాను నిబంధనల ప్రకారం 50 శాతం వార్డులను మహిళలకు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి ,దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కన్నారావు, టిఆర్ఎస్ బక్క పిచ్చయ్య, బిజెపి లింగస్వామి, సిపిఎం పార్టీ నర్సిరెడ్డి, టిడిపి పార్టీ వెంకటేశ్వర్లు, ఎంఐఎం పార్టీ రజియుద్దిన్, "ఆమె ఆద్మీ పార్టీ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.






## ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ తరపున

### - డాక్టర్ వేణుధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

దేవరకొండ, జనవరి 17 (వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామ ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ సభ్యులు శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి ని తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. యువత క్రీడల్లో ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్ గ్రౌండ్లో ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయమని యూత్ సభ్యులు అందరం కలిసి కోరడం జరిగింది అందరి కోరిక మేరకు వెంటనే స్పందించి అతి తక్కువ సమయంలో క్రికెట్ కిట్ ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ తరపున డాక్టర్ వేణుధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

అలాగే మనందరి కోసము మనం అడిగిన వెంటనే కాదనకుండా వాలీబాల్ కిట్ ఇప్పిస్తానని ముందుకు వచ్చిన ఉప సర్పంచ్ దాసరి బాలకృష్ణ ను కమిటీ సభ్యుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలులీ పినారు.

## శ్రీ సోమనాథ క్షేత్రంలో... అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం


### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రంలో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి





ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.



## చౌటుప్పల్ మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

చౌటుప్పల్ వార్తా వేదిక సూర్య

1వ వార్డు జనరల్
2 వ వార్డ్ బీసీ మహిళ
3వ వార్డ్ జనరల్ మహిళ
4 వ వార్డ్ ఎస్సీ జనరల్
5 వ వార్డ్ జనరల్
6 వ వార్డ్ జనరల్ మహిళ
7 వ వార్డ్ జనరల్ మహిళ
8 వ వార్డ్ ఎస్సీ జనరల్
9వ వార్డ్ బీసీ జనరల్
10వ వార్డ్ జనరల్ మహిళ
11వ వార్డ్ జనరల్
12వ వార్డ్ బిసి జనరల్
13వ వార్డ్ బీసీ మహిళ
14వ వార్డ్ జనరల్ మహిళ
15వ వార్డ్ జనరల్ మహిళ
16వ వార్డ్ బీసీ మహిళ
17వ వార్డ్ ఎస్సీ మహిళ
18వ వార్డ్ ఎస్టీ జనరల్
19వ వార్డ్ జనరల్
20వ వార్డ్ బీసీ జనరల్




# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను పైపోరాటాలకు సిద్ధం కావాలి

### 19న నిరసన ర్యాలీ-సభ

నల్లగొండ,జనవరి 17 (వార్తా వేదిక సూర్య): లేబర్ కోడ్స్ , విబి రామ్ జి చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కండి, కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు ,ప్రజలకు సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు యం డి సలీంలి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధి బజార్, ఎఫ్ సీ ఐ గోదాం ల దగ్గర కార్మిక,కర్షక ప్రచార యాత్ర సభ జరిగింది. సిఐటియు రైతు, వ్యవసాయ, కార్మిక సంఘం,నల్లగొండ పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో కార్మిక, కర్షక పోరుయాత్ర జాత లో పాల్గొని సలీమ్ మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే గాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేస్తుందన్నారు. ఒకవైపున ప్రజా సంక్షేమం , దేశభక్తి గురించి దొంగ మాటలు చెప్తూ నేటికి దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చి దోచి పెట్టిందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ ఐ సి, రైల్వే,విమానయానం, టెలి ఫోన్ రంగాలను ఆదాని, అంబానీ, వంటి ఆప్త మిత్రులైన పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని విమర్శించారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడం. విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు విబి జి రామ్ జి, చట్టం భీమా రంగంలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి అను రంగంలో ప్రవేట్ కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్ట సవరణ చేసిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సిఐటియు తెలంగాణ రైతు సంఘం ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీలా జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ మాట్లాడుతూలి విబీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .2005 లో వామపక్ష ల పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందించి చట్టం ప్రకారం వందరోజుల పని కల్పించాలి అన్నారు .దేశంలో 60% కేంద్రం 40 శాతం రాష్ట్రాలు భరించాలినీ చట్టం సవరణ చేశారని ఫలితంగా పథకం రోజు రోజుకు ప్రజలకు పనిలేకుండా పోతుందని ఇది ఎత్తివేసే కుట్రలో భాగమే అన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూలి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా తీసుకువచ్చిందని అన్నారు. వేతనాల కోడ్ 2019 సామాజిక భద్రత కోడ్ 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్ వృత్తి రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు కోడ్ లను ప్రభుత్వం తీసుకురావడం వల్ల



కార్మికులకు అసంఘటిత కార్మికులకు చాలా ప్రమాదం ఉందని అన్నారు. కార్మికుల పని గంటలు, ఎనిమిది నుంచి 12 గంటలకు పెంచుతూ లేబర్ కోడ్లలో పొందుపరిచారని ,కార్మికులు యూనియన్ ను ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసే విధంగా లేబర్ కోడ్ లు ఉన్నాయని తెలియజేశారు. ఈ కోడ్ లను పార్లమెంటులో ఉపసంహరించే వరకు సమైక్య ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు . కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని జనవరి 19న జరిగే కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా నల్గొండ సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు జరుగు నిరసన ర్యాలీలో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహలి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దళితులు గిరిజనులు మైనారిటీల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు.

స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు కార్మిక కర్షక పోరాటాలకు సంఘీభావం తెలిపారు. సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గంజి రాజేష్, సిహెచ్ అనురాధ ,పాక మల్లయ్య, ఔరేశు మారయ్య, సుంకరబోయిన వెంకన్న, పాలకూరి సైదులు, నకేరేకంటి సత్తయ్య, మాంద్ర శీను, బోయపల్లి చంద్రమ్మ, చింతల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్‌లు, విత్తన, విద్యుత్ వి బి జీ రామ్ జీ బిల్లులను తక్షణమే రద్దు చేయాలి

### ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్

నల్లగొండ,జనవరి 17 (వార్తా వేదిక సూర్య): కార్మిక,రైతు,ప్రజా,గ్రామీణ పేదలను నిరంకుశంగా అణిచివేసే, ఉపాధికి దూరం చేసే, అభివృద్ధి నిరోధక బీ జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకు పూనుకుంటున్న ప్రజా వ్యతిరేక బిల్లులను తక్షణమే రద్దు చేయాలని లిఅఖిల భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం)లు ఇచ్చిన పిలుపు మేరకు 4 లేబర్ కోడ్ లను,విద్యుత్ సవరణ బిల్లు,విత్తన బిల్లు,ఉపాధి హామీ చట్టం పథకాన్ని రద్దు చేసే బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం లో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాలను మోపడం అంటే ఇప్పటివరకు అమలు అవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంలో భాగమేనని స్పష్టం చేశారు.,రైతు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోని బీ జే పీ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలకు పూనుకున్నదని,సం,,లో 125 రోజులకు పెంచామని చెప్పి,వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనులను నిషేదిస్తున్నట్లు




గా ఉన్నదని,మిగిలినవి 65 రోజులేనని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తేవడం కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు అని అన్నారు.

విత్తన, విద్యుత్ బిల్లుల మూలంగా రైతులు తమకు నచ్చిన,తమ పొలాల్లో పండే విత్తనాలను ఎంచుకునే హక్కును హరించడంలో కుట్రలో భాగంగా కార్పొరేట్ సంస్థలకు విత్తనాల ఎంపిక,మోటార్ లకు మీటర్లను బిగించే విద్యుత్ సంస్కరణ బిల్లులను తేవడం అన్యాయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా కోశాధికారి గజ్జి రవి, జిల్లా నాయకులు వెంకటేశం, బూరుగు సత్తయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు గంగనబోయిన వీరాంజనేయులు, ఇందూరు సాగర్, రావుల లింగయ్య, ముస్కు అనంత రెడ్డి, వేముల శంకర్, అంజి, గడ్డపాటి పాపయ్య, బిక్షమయ్య, మల్లయ్య, గుడుకుంట్ల సత్తయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు

నల్లగొండ,జనవరి 17 (వార్తా వేదిక సూర్య): సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో, ఎంఈఓ, పిడి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 17వ నుంచి సీఎం కప్ పోటీలు జిల్లాలో ఘనంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలని ఎంపీడీవోస్ ఎంఈఓ పి డి లను కోరారు.

పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా




ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, వసతులు, తాగునీరు, వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలని అన్నారు. శాంతిభద్రతల పరంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశం కల్పించాలన్నారు.

సీఎం కప్ ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, ఎంపీడీవోలు, ఎంఈవోలు పిడి లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు బి-ఫామ్ అందజేస్తాం

### టీఆర్పీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి గట్టు మొగలయ్య ముదిరాజ్

### - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసిన నేతలు

చౌటుప్పల్, జనవరి 17 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP)ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు చేయడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో “గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి గట్టు మొగలయ్య ముదిరాజ్ గారు మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం సాధించేందుకు, ‘ఎవరికి అంతా వారికి అంత’ అనే బలమైన నినాదంతో మన పార్టీ పుట్టింది. పోటీ చేయాలనే అభ్యర్థులు సంప్రదించవలసిన మా ఫోన్ నెంబర్ 9948964906 , మా పార్టీ అధిష్టానానికి పంపడం జరుగుతుంది. రాబోయే చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ బరిలో ఉంటుంది. పోటీ చేసే ప్రతి బీసీ బిడ్డకు పార్టీ తరపున బి-ఫామ్‌లు అందజేస్తాం. మన చౌటుప్పల్ మున్సిపాలిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి. మన పార్టీ గుర్తు అయిన ‘కత్తెర’ తో ఈ దోపిడీదారులను కట్ చేయాలి. అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలి.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అరూరి శివ కుమార్, సాయికుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తాం..

## జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాష్ట్రంలో వీలైనంత తొందరగా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవన్ లో జస్టిస్ ఫర్ రోహిత్ వేముల క్యాంపెయిన్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు.

రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం తీసుకురావాలంటూ దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారని గుర్తు చేశారు, సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి రోహిత్ చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కమిటీకి తెలియజేశారు. కర్ణాటక రాష్ట్రంలో రోహిత్ వేముల చట్టం కోసం క్యాంపెయిన్ కమిటీ రూపొందించిన ముసాయిదాను కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎంకు అందజేశారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కొన్ని విజ్ఞప్తులు చేశారు. రోహిత్ వేముల కేసును పారదర్శకంగా విచారణ జరిపించాలని, న్యాయం చేయాలని కోరారు. రోహిత్ వేముల మరణం తర్వాత యూనివర్సిటీలో 50 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్ల పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి వీటినుంచి వారికి విముక్తి కల్పించాలని కోరారు.

కర్ణాటక రాష్ట్రం తరహాలోనే తెలంగాణలోనూ రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని కోరారు. సమావేశంలో కర్ణాటక ప్రతినిధుల తరపున:

1. హులికుంటే మూర్తి – సీనియర్ అంబేద్కరివాది నాయకుడు మరియు ఉపన్యాసకుడు, కర్ణాటక.
2. డా.ఆశ్నా సింగ్ – అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ లా యూనివర్సిటీ – బెంగళూరు.
3. వి.మృదుల – అడ్వకేట్, కర్ణాటక.
4. రాహుల్ – ఏఎస్ఏ (ఉూూూ), జీకేవీకే – బెంగళూరు.

**హైదరాబాద్ 'జస్టిస్ ఫర్ రోహిత్ వేముల' ఉద్యమం తరపున:**

1. రాధికా వేముల
2. రాజా వెముల
3. ప్రొఫెసర్ భాంగ్య భుక్య – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.
4. ప్రొఫెసర్ సౌమ్యా దేచమ్మ – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.
5. ప్రొఫెసర్ తిరుమల్ – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.
6. ప్రొఫెసర్ రత్నం – యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.
7. వి. రఘునాథ్ – నియమిత సీనియర్ అడ్వకేట్, తెలంగాణ హైకోర్టు.
8. డా. దోంత ప్రశాంత్.
9. తిరుపతి – ఏఎస్ఏ (ASA), హెచ్‌సీయూ.
10. వెన్నెల – ఏఎస్ఏ (ASA), హెచ్‌సీయూ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌ను కాపాడుకుంటాం..

## బిఆర్ఎస్ యువ నేత తలసాని సాయికిరణ్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీ కి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.







కాగా ఉదయం నుండే పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. దీంతో యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్ లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ MG రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్ట్ లు చేసి,144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండించారు.జంటనగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్ లు గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.

తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5 వ తేదీన ర్యాలీ కి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించరు కదా అని ప్రశ్నించారు.

అరెస్ట్ లతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# హిందువులకు మోక్షప్రదాన స్థలం 'మణికర్ణికా ఘాట్

వారణాసి పేరు వినబడగానే మనకు గుర్తుకు వచ్చేది 'మణికర్ణికా ఘాట్.. హిందువులకు మోక్షప్రదాన స్థలంగా పరిగణించబడే అత్యంత పవిత్రమైన శ్మశానవాటిక. ఇక్కడ శరీరాలను దహనం చేసిన వెంటనే ఆత్మకు మోక్షం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. భగవాన్ శివుడు స్వయంగా ఇక్కడ ఉండి భక్తులకు ముక్తిని ప్రసాదిస్తారనే నమ్మకం శతాబ్దాలుగా కొనసాగుతోంది.

అయితే, గత కొన్ని దశాబ్దాలుగా అక్కడ స్మశాన వాటికలో సగం దహనం చేయబడ్డ పార్థివ శరీరాలను, కర్రలను, ఇతర పదార్థాలను గంగలో పడేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే గంగా నదికి చేరడానికి మెట్లు వంటివి కూడా బాగా శిథిలావస్థకు చేరాయి.

మోడీ ప్రధాని అయ్యాక తన నియోజకవర్గం అయిన వారణాసి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. వాటిల్లో విశ్వనాథ కారిడార్, భూగర్భ ఎలక్ట్రికల్ లైన్స్, ఫ్లై ఓవర్స్ ఇలా చాలా ఏర్పాటు చేశారు.

ఇప్పుడు అదే తరహాలో 'మణి కర్ణిక ఘాట్ ని కూడా అవసరమైన మార్పులు చేస్తూ, ప్రాచీన వారసత్వ గుర్తులు చెరిపివేయకుండా ఆధునిక సదుపాయాలతో తీర్చి దిద్దడానికి పనులు మొదలుపెట్టారు. మెట్లు పునర్నిర్మిస్తూ ఉంటే కొన్ని ప్రాచీన మూర్తులు ఇతర ఫలకాలు బయట పడినట్లు అధికారులు చెప్పారు.

ఈ ప్రాజెక్ట్‌కు సుమారు 17.56 కోట్ల రూపాయల వ్యయంతో రూపా, జీూ౭ ఫౌండేషన్ల వంటి CSR నిధుల ద్వారా అమలు చేయబడుతోంది. Edifice Consultants మరియు INI Design Studio వంటి సంస్థలు దీని డిజైన్‌లో పాలుపంచుకుంటు న్నాయి. 2026 చివరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.

**ప్రధాన అభివృద్ధి పనులు:**

**ఎకో–ఫ్రెండ్లీ గ్రీనేటోరియం:** సాంప్రదాయ చెక్క దహనంతో పాటు ఎలక్ట్రిక్ క్రిమేషన్ సౌకర్యం. ఇది చెక్క వినియోగాన్ని 80% వరకు తగ్గిస్తుంది, తక్కువ ఖర్చు మరియు తక్కువ పర్యావరణానికి హాని. అయితే సంప్రదాయ దహన విధానాన్ని కొనసాగించే ఎంపిక కూడా ఉంటుంది.

**నాగర శైలి నిర్మాణం:** మణికర్ణికా ఘాట్ నుంచి తారకేశ్వర మహాదేవ్ ఆలయం వరకు మూడు అంతస్తుల భవనాలు నాగర శైలిలో నిర్మించబడుతున్నాయి.

**ఇతర సౌకర్యాలు:** కర్రలు అమ్మకాలకు ప్రత్యేక ప్లాజా, నీటి మార్గం ద్వారా చెక్క తరలింపుకు ర్యాంప్‌లు, ప్రేక్షకులకు సీటింగ్, VIP వీక్షణ ప్రాంతాలు, టాయిలెట్లు, తాగునీరు, CCTV కెమెరాలు.

మణికర్ణికా కుండ్, రత్నేశ్వర మహాదేవ్ ఆలయం, చక్ర పుష్కరిణి కుండ్,



దత్తాత్రేయ పాదుక వంటి పురాతన ప్రదేశాల బ్యూటిఫికేషన్. ూూ× (పురావస్తు శాఖ) పర్యవేక్షణలో 17వ శతాబ్దానికి ముందు ఉన్న నిర్మాణాలకు వేటికి హాని రాకుండా చూస్తున్నారు.

మణికర్ణికా ఘాట్ పునరావాసం కేవలం ఆధునికీకరణ కాదు – ఇది సంప్రదాయాన్ని గౌరవిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతూ, పెరుగుతున్న భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రయత్నం. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత మణికర్ణికా మరింత గౌరవప్రదంగా, సౌందర్యవంతంగా మారుతుందని భక్తులు ఆశిస్తున్నారు.

హర్ హర్ మహాదేవ్!

# తెలంగాణలో తుగ్లక్ పాలన: కేటీఆర్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తుగ్లక్ పాలన తుగ్లక్ అంటే ఎట్లా ఉంటాడో రేవంత్ రెడ్డిని చూసి అర్థం చేసుకుంటున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. శనివారం తెలంగాణ భవన్లో కేటీఆర్ సీనియర్ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. కేటీఆర్ మాట్లాడుతూ "చారిత్రకంగా హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలుగా పెద్ద నగరంగా విస్తరించాయి. ఈ రెండు నగరాలు ప్రపంచవ్యాప్తంగా జంట నగరాలుగా పేరుపొందాయి. ఆరు గ్యారెంటీలు 420 హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చావు. హామీల అమలును పక్కనపెట్టి కేవలం పేర్లు మార్చడం పైన దృష్టి పెట్టారు. మొదట టిఎస్ తీసేసి టీజీ అన్నారు. ఆ తర్వాత తెలంగాణ తల్లిని మార్చారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను తీసేశారు. అధికార చిహ్నం నుంచి కాకతీయ కళా తోరణాన్ని చార్మినార్ ను తీసివేశారు. వీటన్నిటి వలన ప్రజలకి ఏమాత్రం లాభం జరిగిందో ప్రభుత్వం చెప్పాలి. ఇలాంటి పిచ్చి పనులు తుగ్లకు పనులు తప్పించి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదు.ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారు .కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారు. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగింది వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇచ్చారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్ కు చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉంది. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రజలంతా సంఘటితమై మా పార్టీని ఆహ్వానించారు. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వారే. సికింద్రాబాద్ లో పుట్టిన బిడ్డలు గా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని సికింద్రాబాద్ ప్రజలు పోరాటం చేస్తున్నారు. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదు, గ్యారంటీలను అమలు చేయడానికి. కానీ, ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి చేయడం లేదు. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నాడు. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని



శాంతియుతంగా చేపట్టారు. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి అధికార శాశ్వతం కాదు అని. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగడు రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి." అని హితవు పలికారు.

# త్వరలో బిఆర్ఎస్ ముక్కలవ్వడం ఖాయం

## - తెలంగాణ రాజకీయాల్లో పోటీ కాంగ్రెస్ - బిజెపి మధ్యే

## - రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఈ రోజు తెలంగాణ రాజకీయాల్లో పోటీ కేవలం కాంగ్రెస్ – బిజెపి మధ్యే ఉందని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఈ రెండు పార్టీలనే ప్రత్యామ్నాయాలుగా చూస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో పూర్తిగా కనుమరుగైందని తెలిపారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఒ మున్సిపాలిటీ ఎన్నికల విజయ్ సంకల్ప సమ్మేళనంలో మాట్లాడుతూ త్వరలో బిఆర్ఎస్ ముక్కలవ్వడం ఖాయం అని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు 40 శాతం కమీషన్ల ప్రభుత్వంగా మారిందని, దోచుకున్న ప్రజాసొమ్మును పంచుకోవడంలోనే బిఆర్ఎస్ వారు నిమగ్నమై ఉన్నారని, ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసి





ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించి ఏ క్షణమైనా ఎన్నికలు జరగొచ్చని చెబుతూ ఆ ఎన్నికలకు బిజెపి తయారై ఉందని తెలిపారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఇంచార్జ్‌లుగా నియమితులైన వారు విస్తృత ప్రచారం చేసి బిజెపి జెండా ఎగురవేసేలా సంసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపిచ్చారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి సాధించిన విజయం మన మొదటి మెట్టు కాగా, రెండో మెట్టు రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడమే అని చెప్పారు.

ఇటీవల గ్రామ పంచాయతీల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా సుమారు వెయ్యి మంది సర్పంచులు, దాదాపు 10 వేల మంది వార్డు మెంబర్లు, 1200 నుంచి 1500 మధ్య ఉపసర్పంచులను గెలుచుకున్నామని రామచందర్ రావు తెలిపారు.

బిజెపి కేవలం 5 వేల స్థానాల్లో మాత్రమే పోటీ చేసినప్పటికీ, గతంలో 150 సర్పంచ్ స్థానాల నుంచి నేడు దాదాపు వెయ్యి సర్పంచ్ స్థానాల్లో గెలవడం అంటే గ్రామీణ ప్రజల్లో కూడా బిజెపికి ఆదరణ వేగంగా పెరుగుతోందని స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ సుమారు 10 వేల స్థానాల్లో పోటీ చేసి కూడా కేవలం రెండు వేల స్థానాల్లో మాత్రమే గెలిచిందని చెబుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రం గెలిచిన వారంతా తమవారేనని చెప్పుకుంటోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఢిల్లీకి వెళ్లడం – రావడం లేదా బహిరంగ సభలు పెట్టడం తప్ప పాలనపై దృష్టి పెట్టడం లేదని ఆయన విమర్శించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ఏది? ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? అని రావు ప్రశ్నించారు. రైతులకు రైతుబంధు బంద్ పెట్టారని, ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు 40 శాతం కమీషన్ల ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు.

మంత్రుల మధ్య బహిరంగ ఘర్షణలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తలను తుపాకీ పెట్టి బెదిరింపులకు గురిచేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో అసలు అభివృద్ధి లేదని, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే అభివృద్ధి జరుగుతోందని స్పష్టం చేశారు. గత 11 ఏళ్లలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 12 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చిందని తెలిపారు.

అయినప్పటికీ తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ రోజు నగరాలు ముందుకు వెళ్తున్నాయంటే, స్వచ్ఛ భారత్ అమలవుతుందంటే, అమృత్ సిటీలు, స్మార్ట్ సిటీల కింద అభివృద్ధి జరుగుతుందంటే.. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధుల వల్లనే సాధ్యమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. కాగా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని రావు ఆరోపించారు.

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసినదంతా శూన్యం కాగా, గతంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మరింతగా దోచుకుంటోందని రామచందర్ రావు ధ్వజమెత్తారు. మన భవిష్యత్తు బాగుండాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని తేల్చి చెప్పారు. పట్టణాలు అభివృద్ధి చెందాలంటే, పేదలకు ఇండ్లు రావాలంటే, ఆరోగ్య భద్రత కావాలంటే– అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల ద్వారానే సాధ్యం అని స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్షనేత ఏవీఎన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్,వెంకటరమణా రెడ్డి, రామారావు పాటిల్, సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా నల్గొండ అభివృద్ధి

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

## 25 నెలల్లోనే నల్గొండ కార్పొరేషన్ తెచ్చా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): రాజకీయాలకతీతంగా నల్గొండను అభివృద్ధి చేస్తున్నామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం. కార్పొరేషన్ పరిధిలో అన్ని వార్డులో సిసి రోడ్లు భూగర్భ మురికి కాలువలతో అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నల్గొండలో రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కోమటి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ "నా కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ చేశారు. నల్గొండ ప్రజల పక్షాన కృతజ్ఞతలు. వచ్చే ఎన్నికల్లో నల్గొండ కార్పొరేషన్ లో అన్ని స్థానాలు గెలిచి సీఎంకు గిఫ్టుగా ఇవ్వాలి. మున్సిపాలిటీ కంటే కార్పొరేషన్ కు ఎక్కువ నిధులు వస్తాయి.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కావటం వల్ల కేంద్రం నుండి నేరుగా నిధులు తెచ్చేందుకు అవకాశం ఉంది. 25 నెలల్లోనే కార్పొరేషన్ తీసుకువచ్చాను. గతంలో కన్నా ఇంకా వేగంగా నల్గొండను అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం ఉంది. హైదరాబాద్‌లా నల్గొండను అభివృద్ధి చేసుకోవచ్చు. నల్గొండ కార్పొరేషన్‌లో ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తో పాటు, రూ.700 కోట్లతో ఓఆర్ఆర్ నిర్మాణం చేస్తాం. రూ.140 కోట్లతో బ్రహ్మ గారి గుట్ట ,లతీఫ్ సాబ్ దర్గా గుట్ట అభివృద్ధి చేస్తాం.ఎస్ఎల్ బిసిని పూర్తి చేయడమే లక్ష్యం. ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ కి 450 కోట్లు మంజూరు చేయించాను. బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా మునుగోడు, చండూరులకు సైతం సాగునీరు. నల్గొండ ప్రజలందరూ మాట సమరస్యంతో శాంతియుతంగా ఉండాలి. కార్పొరేషన్ అభివృద్ధికి సహకారం అందించాలి." అని కోరారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
18, జనవరి 2026


# సినీ వార్తలు



## ప్రభాస్ స్పిరిట్‌కు
# డేట్ ఫిక్స్
### 2027 మార్చి 5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'సౌండ్ స్టోరీ' టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది,.



# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

### ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్

'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.

# హిట్టు కొట్టి చూపించా.. వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్

'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతు ందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవా దాలు. నేను చాలారోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శ కుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.






# మన శంకరవర్రప్రసాద్ గారు
### రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు

టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు.

వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణేశ్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.


# చేతులు మారిన మద్రాస్ ఎన్టీఆర్ ఇల్లు
### కొత్తగా తీర్చిదిద్దుతున్న చదలవాడ సోదరులు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటుడు, దివంగత ఎన్.టి.రామారావు నివసించిన చెన్నైలోని ఇల్లు నందమూరి సోదరుల నుంచి చదలవాడ సోఓదరుల చేతుల్లోకి వెళ్లింది. దానిని అమ్మేయడంతో ఇప్పుడు వారు పూర్వపుశోభ తీసుకొచ్చే దిశగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. జరుగు తున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ప్రజలు సందర్శించడానికి అనుమతించనున్నారు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటికి సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. చెన్నై త్యాగరాయనగర్‌లోని బజుల్లా రోడ్డులో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటిని 1953లో ఎన్టీఆర్ తన సతీమణి బసవతారకం పేరిట కొనుగోలు చేశారు. ఈ ఇల్లు ఆయనకు ఎంతో కలిసి వచ్చిందని చెబుతారు. కొన్నేళ్లకు కళా విహీనంగా మారిన ఆ ఇంటికి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు పలువురు అభిమానులు ప్రయత్నించినా సుమారు 30 మంది వారసులు ఉండటంతో ఆ ప్రయత్నాలు కొలిక్కిరాలేదు.

ప్రస్తుతం ఆ ఇంటిని తాము కొనుగోలు చేసినట్లు నందమూరి కుటుంబానికి సన్నిహితులు, బంధువులైన చదలవాడ సోదరులు తిరుపతిరావు, శ్రీనివాసరావు వెల్లడించారు. ఆ ఇంటికి మరమ్మతు పనులు ప్రారంభించారు. నిర్మాణశైలిని మార్చకుండా తీర్చిదిద్దుతున్నారు. ఇంటి ముందు ఉన్న ఫ్లైవర్ పైనుంచి వెళ్లేవారు చూసినా కనిపించేలా ఇంటి ప్రధాన ద్వారం పైన 'శ్రీకృష్ణపాండవీయం' చిత్రంలో సుయోధనుడి పాత్రలో కనిపించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఎన్టీఆర్ ఇంటిని చూసి ఆనందించేలా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల చదలవాడ శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ నివాసం అప్పట్లో అభిమానులతో కళకళలాడేది. పలువురు అభిమానులు మద్రాస్‌కు చేరుకుని తమ అభిమాన నటుడు ఎన్టీఆర్‌ను కనులారా చూసి ఆనందించేవారు. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలడం, ఎన్టీఆర్ కుటుంబం చెన్నైను వీడటం వంటి కారణాలతో ఆ ఇంటిని పట్టించుకునేవారు లేకపోయారు.

# మరో భిన్నమైన కథతో ధనుష్..కర మూవీ




రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మరోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**